క్లుప్తంగా

క్షయ వ్యాధిని ముందుగానే గుర్తిస్తే నివారించొచ్చు



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

భూదాన్‌పోచంపల్లి : క్షయ వ్యాధిని ముందుగానే గుర్తిస్తే నివారించొచ్చని మండల వైద్యాధికారిణి శ్రీవాణి అన్నారు. పట్టణ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా టీబీ చికిత్స పొందుతున్న రోగుల కుటుంబాల సభ్యులకు ప్రత్యేక టీబీ హెల్త్ క్యాంపు నిర్వహించారు. అనుమానిత లక్షణాలున్న వారికి సీబీఎన్ఏటీ, ట్రునాట్, తెమడ, హెచ్ఐవీ పరీక్షలు నిర్వహించారు. అనంతరం టీబీ సంచార వాహనాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ శ్రీనివాస్, టీబీ డీసీపీఎం సైదులు, టీబీసూపర్‌వైజర్ శ్రీనివాస్‌రెడ్డి, నోడల్ పర్సన్ ఎంఏ బేగ్, సూపర్‌వైజర్ అశ్విని, సతీష్, రవికుమార్, జానకి ఏఎన్ఎంలు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

బొడ్రాయి వార్షికోత్సవాలు



జలబిందెలు తీసుకుని వస్తున్న మహిళలు

మోటకొండూర్ : మండలం కేంద్రంలో బొడ్రాయి పండుగ వార్షిక ఉత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆడపడుచులు, మహిళలు, భక్తులు బొడ్రాయికి గణపతి పూజ, విశేష హోమం, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. మాజీ సర్పంచ్ వడ్డెబోయిన శ్రీలత శ్రీనివాస్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వేడుకల్లో మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ పాల్గొని పూజలు చేశారు.

మెరిట్ స్కాలర్ షిప్‌కు విద్యార్థుల ఎంపిక



నవ్యశ్రీ



లింగస్వామి

రామన్నపేట: నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్ షిప్ (ఎన్ఎంఎంఎస్)నకు మండలంలోని సిరిపురం ఉన్నత పాఠశాలకు చెందిన బింగి నవ్యశ్రీ, కడారి లింగస్వామిలు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను శుక్రవారం ప్రధానోపాధ్యాయుడు పురుషోత్తంరెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.



జెట్టి ఆరాధ్య

ఆత్మకూరు(ఎం): నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్ షిప్‌నకు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న రాయిపల్లి గ్రామానికి చెందిన జెట్టి ఆరాధ్య ఎంపికైంది. శుక్రవారం జెట్టి ఆరాధ్యను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొత్త మహదేవరెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

ఎంపీ డీకే అరుణను కలిసిన నాయకులు

భువనగిరి : బీజేపీ జిల్లా అధ్యక్షుడు అశోక్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు శుక్రవారం హైదరాబాద్‌లో ఎంపీ డీకే అరుణను కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, నాయకులు కాదురి అచ్చయ్య, రచ్చ శ్రీనివాస్, గుంటుపల్లి సత్యం పాల్గొన్నారు.

పండ్లు పంపిణీ

వలిగొండ : మండలంలోని టేకులసోమారం గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త చేగూరి మల్లేశం జన్మదినం సందర్భంగా శుక్రవారం స్థానిక ఆస్పత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మల్లేశం యువసేన సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

మోత్కూరు : బీజేపీ మండల కమిటీ శుక్రవారం ఆ పార్టీ మండల అధ్యక్షుడు గూదె మధుసూదన్ యాదవ్ ప్రకటించారు. మోత్కూరు మండల ఉపాధ్యక్షులుగా రాదారపు మల్లేషం, లెల్లెల బాలనర్సయ్య, నార్సింగ్ మహేష్, గుంటి సతీష్, ప్రధాన కార్యదర్శులుగా పైళ్ల సతీష్, వేముల దశరథ, కార్యదర్శులుగా బండ నరసింహ, సతీష్, బండారి నరేష్, సుతారపు వెంకన్న, కోశాధికారిగా కడమంచి యాదమ్మ, సైదులును ఎన్నుకున్నారు. నూతన కమిటీకి గుజ్జ సోమనర్సయ్య, ఏనుగు జితేందర్‌రెడ్డి, భీమిడి తిరుమల్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

ఆర్థికసాయం అందజేత

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం గ్రామానికి చెందిన పంగ నర్సమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. గ్రామానికి చెందిన బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, కోక బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ కోక భిక్షం శుక్రవారం నర్సమ్మ మృదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గన్నెబోయిన వీరస్వామి, గన్నెబోయిన నరసింహ, భూపతి బుచ్చిరాములు, అంబటి భిక్షం పాల్గొన్నారు.

సీఎం సభకు జనసందోహం

- ప్రజాపాలన- ప్రగతిబాట బహిరంగ సభ విజయవంతం
- ఆకట్టుకున్న కళాకారుల ఆటాపాట



సీఎం రేవంత్ రెడ్డికి యాదగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి ప్రతిమను అందజేస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య దంపతులు



అభివాదం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు అయిలయ్య, అనిల్‌కుమార్‌రెడ్డి

యాదగిరిగుట్ట: ఆలేరు నియోజకవర్గంలోని తుర్కపల్లి మండలం తిర్మలాపూర్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రజాపాలన-ప్రగతిబాట బహిరంగ సభకు జనం భారీగా తరలివచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డితో పాటు శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి గందమల్ల రిజర్వాయర్‌తో పాటు సుమారు రూ.1051.45 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఆర్టీసీ బస్సులు, డీసీఎంలు, కార్లు ఇతర వాహనాల్లో సుమారు 40 వేల మంది హాజరయ్యారు.

భారీ ఏర్పాట్లు..

బహిరంగ సభకు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య భారీ ఏర్పాట్లు చేశారు. మధ్యాహ్నం 1గంటల నుంచే వివిధ ప్రాంతాలకు చెందిన పార్టీ కార్యకర్తలు, నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున సభ ప్రాంగణానికి చేరుకున్నారు. వచ్చిన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎండకు, వర్షానికి తట్టుకునేలా మూడు వాటర్ ప్రూఫ్ టెంట్లను ఏర్పాటు చేశారు. సభ ప్రాంగాణంలోకి వచ్చే ప్రతి ఒక్కరికి మంచి నీటిని అందించడంతో పాటు మజ్జిగ ప్యాకెట్లను ఇచ్చారు. భారీ ఎల్ఈడీ స్క్రీన్‌లను పెట్టారు. సభ ప్రాంగణంలో ఉక్కపోత ఉండకుండా ఫ్యాన్లు ఏర్పాటు చేయడంతో పాటు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి పోలీసులు పర్యవేక్షించారు. సభకు వచ్చే వారిని పోలీసులు క్షుణ్ణంగా తనిఖీలు చేశారు.

కళాకారుల ఆటాపాట..

కళాకారులు తమ ఆట పాటలతో సభలో ఉన్న ప్రజలను, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులను ఉత్సాహపరిచారు. సాంస్కృతిక సారథి చైర్ పర్సన్ వెన్నెల ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాలు, రేవంత్‌రెడ్డి, బీర్ల ఐలయ్యపై పాడిన పాటలు ఆకట్టుకున్నాయి.

వేద పండితుల స్వాగతం..

సీఎం రేవంత్‌రెడ్డికి యాదగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ అర్చకులు సంప్రదాయ స్వాగతం పలికారు. శ్రీస్వామి వారి ఆలయం నుంచి తీసుకువచ్చిన కుంకుమను తిలకంగా దిద్దిన అర్చకులు, శంకుస్థాపనలు చేసే ప్రదేశానికి భాజ భజంత్రీలతో తీసుకెళ్లారు. ఈఓ వెంకట్రావ్ సీఎం రేవంత్‌రెడ్డికి స్వాగతం పలికి, అర్చకులను పరిచయం చేశారు.

చెక్కుల అందజేత

మహిళా సంఘాలకు రూ.54కోట్ల 70లక్షల బ్యాంక్ లింకేజీల చెక్కును సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు సీతక్క, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్, తుమ్మల నాగేశ్వర్ రావు, విప్ బీర్ల ఐలయ్య, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా మహిళలకు అందజేశారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల పత్రాలను, కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను సీఎం అందజేశారు.

సీఎం రేవంత్‌రెడ్డికి సన్మానం..

బహిరంగ సభ ముగిసిన తరువాత సీఎం రేవంత్‌రెడ్డిని ప్రభుత్వ బీర్ల ఐలయ్య దంపతులు సన్మానించారు. యాదగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ప్రతిమను, లడ్డూ ప్రసాదాలను అందజేశారు. కలెక్టర్ హనుమంత రావు, అడిషనల్ కలెక్టర్లు వీరారెడ్డి, భాస్కర్‌రావు, కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, నీలం పద్మ వెంకటస్వామి, బీర్ల శంకర్, చీర శ్రీశైలం, గుండ్లపల్లి భరత్‌గౌడ్‌లు నాగలి, యాదగిరీశుడి చిత్రపటాలను అందజేశారు.



సభలో కళాకారుల ఆటాపాట

అరగంట ట్రాఫిక్ జామ్

బొమ్మలరామారం : తుర్కపల్లి మండలం తిర్మలాపూర్‌లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన, అనంతరం నిర్వహించిన బహిరంగ సభకు భారీగా ప్రజలు తరలివచ్చారు. దీంతో అరగంట పాటు ట్రాఫిక్ జామైంది. తుర్కపల్లి ఎక్స్‌రోడ్ వద్ద భారీ వాహనాలను దారి మళ్లించి బొమ్మలరామారం మండలం మీదుగా పంపించారు. కాగా ట్రాఫిక్ డీసీపీ మల్లా రెడ్డి ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియంత్రించగా 10 సీఐలు,15 మంది ఎస్ఐలు,10 మంది ప్రొబేషనరీ ఎస్ఐలు, 105 మంది కానిస్టేబుల్‌లతో ట్రాఫిక్ విధులు నిర్వహించారు.

సభలో మహిళకు అస్వస్థత

తుర్కపల్లి: మండలంలోని తిర్మాలపూర్‌లో జరిగిన సీఎం బహిరంగసభలో మోటకొండూరు మండలానికి చెందిన సూరమ్మ అనే మహిళ అస్వస్థతకు గురైంది. సభికులు గమనించి 108 వాహనంలో భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించారు.



సీఎం రేవంత్ రెడ్డికి నటరాజస్వామి ప్రతిమను అందజేస్తున్న కలెక్టర్ హనుమంతరావు



సీఎం రేవంత్ రెడ్డికి వేంకటేశ్వర స్వామి ప్రతిమను అందజేస్తున్న ఉపేందర్ రెడ్డి

రైతులు భూ సమస్యలు పరిష్కరించుకోవాలి



భూదాన్‌పోచంపల్లి : రెవెన్యూ సదస్సులో మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి



మోత్కూరు : మాట్లాడుతున్న తహసీల్దార్ జ్యోతి

భువనగిరి : మండలంలోని ఎర్రంబెల్లి, నాగిరెడ్డిపల్లి గ్రామాల్లో శుక్రవారం భూ భారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల నుంచి భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అంజిరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : రెవెన్యూ సదస్సులో రైతులు పాల్గొని తమ భూ సమస్యలు పరిష్కరించుకోవాలని తహసీల్దార్ పి.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కప్రాయిపల్లి, మెహర్‌నగర్ గ్రామాల్లో భూ భారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ నాగేశ్వర్‌రావు, ఎంఆర్ఐ గుత్తా వెంకట్‌రెడ్డి, ఏఆర్ఐ సత్యనారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేనిగుంట్ల లాలయ్యయాదవ్, సీనియర్‌అసిస్టెంట్ మాధురి, సౌజన్య, రహీంషరీఫ్, కరుణాకర్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న భూ భారతి సదస్సు

వలిగొండ : మండలంలోని పులిగిల్ల, గోపరాజుపల్లి గ్రామాల్లో శుక్రవారం భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ దశరథ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ పల్లవి, రెవెన్యూ అధికారులు మనోహర్, కర్ణాకర్ రెడ్డి, నగేష్, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

బుజిలాపురంలో..

మోత్కూరు : మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం గ్రామంలో శుక్రవారం భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. భూ సమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పి.జ్యోతి, డిప్యూటీ తహసీల్దార్ ఎం.ఉపేందర్, గిర్దావర్లు దాసరి శ్రీనివాస్, సుమన్, రికార్డు అసిస్టెంట్ దాసరి వీరన్న పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు భయం పట్టుకుంది : మాజీ ఎమ్మెల్యే



మాట్లాడుతున్న గొంగిడి సునీత

మోటకొండూర్: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కాక ముందే భయం పట్టుకుందని మాజీ ప్రభుత్వవిప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి విమర్శించారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తుర్కపల్లి పర్యటన నేపథ్యంలో మాజీ గ్రామ సర్పంచ్‌లను బైండవర్ చేయడం వారి భయాన్ని బయటపెడుతుందన్నారు. అభివృద్ధి పనులకు వస్తున్న ముఖ్యమంత్రికి ఇంత భయం ఎందుకో చెప్పాలని ప్రశ్నించారు. ఎన్ని మాయ మాటలు చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మరన్నారు. కార్యక్రమంలో ఎగ్గిడి కృష్ణ, సిరబోయిన నర్సింగ్‌యాదవ్, బాల్దలింగం, వెంకటేష్, యాదయ్య ఉన్నారు.

పోలీసులను పెట్టి సభకు తరలించారు

యాదగిరిగుట్ట: తుర్కపల్లి మండలం తిర్మలాపూర్‌లో జరిగిన కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభకు ప్రజలు ఎవరు వెళ్లకుంటే పోలీసులను పెట్టి బలవంతంగా తీసుకెళ్లారని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వస్తున్నారని బీఆర్ఎస్ కార్యకర్తలను ఎక్కడికక్కడ అరెస్టులు చేసి నియంతృత్వంగా వ్యవహరించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తారని, ఇచ్చిన హామీలను నెరవేర్చాలని నిలదీస్తారనే అక్రమంగా అరెస్టులు చేశారన్నారు. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, పోలీసులు ఆ విషయాన్ని గుర్తుంచుకొని విధులు నిర్వహించాలన్నారు.

వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనోత్సవాలు



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట : మండలంలోని సిరిపురం శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం నూతన ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనోత్సవాలు శుక్రవారం కనులపండువగా నిర్వహించారు. చక్రవర్తుల గోపాలచార్యుల యాజ్ఞికుల బృందం ఆధ్వర్యంలో పూజలు చేశారు. అనంతరం శ్రీ ఆండాల్ (గోదాదేవి)అమ్మవారు, ఆళ్వార్ల విగ్రహాలతో పాటు నూతన ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠించారు. ఏళ్ల అనిరుద్‌రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. వేడుకలో ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కట్ట దశరథరెడ్డి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ అంబటి ఉపేంద్ర రవీందర్‌రెడ్డి, మార్కెట్ వైస్‌చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, మాజీ జెడ్పీటీసీ పున్న లక్ష్మీజగన్మోహన్, మాజీ సర్పంచ్‌లు అప్పం లక్ష్మీనర్సు, రాపోలు నిర్మలానర్సింహ పాల్గొన్నారు.

ముగిసిన బ్రహ్మోత్సవాలు

ఆలేరురూరల్ : పట్టణంలోని శ్రీకనుక దుర్గా దేవి ఆలయ బ్రహ్మోత్సవాలు శుక్రవారం ముగిశాయి. మహిళలు బోనాలు ఎత్తుకుని ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి సమర్పించారు. మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి, బూడిద బిక్షమయ్యగౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు హరినాథ్, బేతి రాములు, పుట్ట మల్లేషం, వస్పరి శంకరయ్య, జెల్లి నర్సింహులు, రవి పాల్గొన్నారు.

సుద్దాల హనుమంతు జయంతి

భువనగిరిటౌన్ : పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ప్రజా కళాకారుడు సుద్దాల హనుమంతు జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏశాల అశోక్, పార్టీ మండల కార్యదర్శి దాసరి లక్ష్మయ్య, నాయకులు నాగపురి, యాదగిరి బండి బాల నరసింహ, ఏనుగు మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యాదగిరీశుడిని దర్శించుకున్న ప్రముఖులు

యాదగిరిగుట్ట: యాదగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌లు శుక్రవారం వేర్వేరుగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వీరికి సంప్రదాయంగా స్వాగతం పలికారు. గర్భాలయంలో స్వయంభూ, ప్రతిష్ఠా అలంకారమూర్తులను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. శ్రీస్వామిని దర్శించుకున్న వీరికి అర్చకులు వేద ఆశీర్వచనం చేయగా, ఈఓ వెంకట్రావ్ లడ్డూ ప్రసాదం అందజేశారు.



మంత్రి దామోదర రాజనర్సింహకు శ్రీస్వామి వారి చిత్రపటాన్ని అందజేస్తున్న ఈఓ వెంకట్రావ్

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

భూదాన్‌పోచంపల్లి : బడిబాట కార్యక్రమంలో భాగంగా పట్టణ కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్ఎం పుష్పలత, ఉపాధ్యాయులు నర్సింహారావు, బ్రహ్మాచారి, అంజయ్య, బోయ శ్రీనివాసులు, కృష్ణ, జ్యోతి, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ చైర్మన్లు, సభ్యులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో శుక్రవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో జరిగిన బడిబాట కార్యక్రమంలో ఎంఈఓ కొత్త మహదేవరెడ్డి మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్‌తో పాటు ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలి

రామన్నపేట : బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని కక్కిరేణి గ్రామంలో గ్రామసభను నిర్వహించారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉపేందర్‌జీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న వసతులను వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శేఖర్‌రెడ్డి, రమేష్, జ్యోతి, గ్రామస్తులు మడూరి సోమేశ్వర్‌రావు, వేముల సైదులు, భాషకర్ల నరేందర్‌రెడ్డి, జోగు కిషన్, దేవేందర్, సింహాద్రి, వేముల లింగస్వామి, వెంకన్న, బొర్రయ్య, గణేష్, నవీన్, శ్రీధర్, లింగమ్మ పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి : బడిబాట ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

వలిగొండ : ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని ఎంఈఓ సుంకోజు భాస్కర్ అన్నారు. శుక్రవారం మండలంలోని చిత్తాపురం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో, మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ పాఠశాలలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగేందర్, సైదారెడ్డి, శ్రీనివాస్, విజయ నిర్మల, వెంకటేశ్వర్లు, స్వామి, లక్ష్మీ, కవిత, చంద్రకళ, మల్లేశం, జిలానీ, స్వామిరాజ్, వెంకటేశం, శివాజీ, లింగయ్య, శారద, నవీన్ పాల్గొన్నారు.



వలిగొండలో..

బడిబాటను విజయవంతం చేయాలి

మోత్కూరు : బడిబాటను విజయవంతం చేయాలని ఎంఈఓ టీపిరెడ్డి గోపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బడిబాట కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అరవిందరాయుడు, అంజయ్య, రాంప్రసాద్, వెంకటయ్య, శ్రీనివాస్, లలితకుమారి, రవీంద ర్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్, వెంకటాచారి, శ్రీనివాస్, రవికుమార్, లింగయ్య, జయశ్రీ, స్వప్న, వెంకటేశ్వర్లు, విమలమ్మ, అశోక్, పీడీ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

బడి ఈడు పిల్లలను బడికి పంపించాలి

గుండాల : బడి ఈడు పిల్లలను బడికి పంపించాలని అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ సత్యలక్ష్మి, ప్రధానోపాధ్యాయుడు ఎలుగు లింగయ్య కోరారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని అంబాల గ్రామంలో జరిగిన గ్రామ సభలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సైదులు, ఉపాధ్యాయులు నవ్య, నరసింహ, భాగ్యలక్ష్మి, వసుమతి, మల్లయ్య పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు



భువనగిరిటౌన్ : వైద్య పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

భువనగిరిటౌన్ : వందరోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కా ర్మికులకు, సిబ్బందికి వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామలింగం, శానిటరీ ఇన్‌స్పెక్టర్, హెల్త్ అసిస్టెంట్, డాక్టర్లు, వైద్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మోత్కూర్ : మున్సిపాలిటీలో వంద రోజుల కార్యచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్, వైద్యాధికారి అమరావతి , సైదమ్మ, శ్రవణ్ కుమార్ , శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం



చెక్కు అందజేస్తున్న తహసీల్దార్, మార్కెట్ చైర్మన్

చౌటుప్పల్ : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం గ్రామంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురికి మంజూరైన కల్యాణలక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వీరాబాయి, మాజీ జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, సింగిల్‌విండో మాజీ చైర్మన్ వెల్గ రాజశేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పబ్బు రాజుగౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్, ఆర్ఐ బాణాల రాంరెడ్డి, పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుర్వి నర్సింహ, బోయ దేవేందర్, నాయకులు మొగుదాల రమేష్, కొయ్యడ సైదులు పాల్గొన్నారు.

వివిధ పార్టీల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు అరెస్టు

భువనగిరి: తుర్కపల్లి మండలం తిర్మలాపురం గ్రామంలో సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభ ఉన్నందున శుక్రవారం మండలంలోని బీఎన్ తిమ్మాపురం గ్రామానికి చెందిన బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వల్దాస్ రాజ్ కాళభైరవను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు.

భువనగిరిటౌన్ : జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ఉన్న నేపథ్యంలో శుక్రవారం పలువురు బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేశారు.

రాజాపేట : మండలానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో బీర్ఎస్ మండల అధ్యక్షుడు సట్టు తిరుమలేష్, సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు గుంటి మధుసూదన్‌రెడ్డి, ఉపసర్పంచుల ఫోరం మాజీ ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్ గౌడ్, నాయకులు వెంకట్‌రాంరెడి పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): తుర్కపల్లి మండలం తిరుమలాపురంలో శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభ ఉన్నందున ముందస్తుగా పలువురు బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు చేసిన బీఆర్ఎస్ నాయకులను మేడిపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, మాజీ సర్పంచ్‌లు లగ్గాని రమేష్ గౌడ్, సామ తిరుమలరెడ్డి తదితరులు ఉన్నారు.

సంస్థాన్ నారాయణపురం: జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ఉన్నందున మాజీ సర్పంచ్‌ల సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్యను శుక్రవారం పోలీసులు అరెస్టు చేశారు.

వలిగొండ : తుర్కపెల్లి మండలంలోని తిరుమలాపురంలో సీఎం బహిరంగ సభ ఉన్నందున మండల కేంద్రానికి చెందిన సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, పట్టణ కార్యదర్శి గర్దాసు నర్సింహలను శుక్రవారం పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం సొంత పూచికత్తుపై విడుదల చేశారు.

బొమ్మలరామారం : తుర్కపల్లి మండలం తిర్మలపూర్‌లో సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ నేపథ్యంలో మండలంలోని పలు గ్రామాల తాజా మాజీ సర్పంచ్‌లను శుక్రవారం పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో మేడబోయిన గణేష్, సుర్వీ గోవింద్ గౌడ్, అశోక్ నాయక్, బీరప్ప,ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ నాయక్, రాంరెడ్డి ఉన్నారు.

ఆలేరురూరల్ : తుర్కపల్లి మండలంలో సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభ ఉన్నందున శుక్రవారం కల్లు గీత కార్మిక సంఘం నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో ఆ సంఘం జిల్లా నాయకుడు బైరి మహేంద్‌గౌడ్ , మాసాపేట రాజు, భీమగాని నర్సింహులు, బైరి కాలేందర్, సాగర్, ఈసారపు ఆంజనేయులు, మిట్టపల్లి సతీష్ తదితరులు ఉన్నారు.

రాజకీయ శిక్షణ తరగతుల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

మోత్కూరు : యాదగిరిగుట్టలో ఈ నెల 9, 10, 11 తేదీల్లో జరుగనున్న సీపీఎం జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను శుక్రవారం సీపీఎం పట్టణ కార్యదర్శి రాచకొండ రాములమ్మ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కూరెళ్ల నరసింహ, కూరపాటి రాములు, మెతుకు అంజయ్య, కందుకూరి నరసింహ, ఎండీ.తహర పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

గుండాల : యాదగిరిగుట్టలో ఈ నెల 9, 10, 11 తేదీల్లో నిర్వహించనున్న సీపీఎం రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు మద్దెపురం రాజు కోరారు. శుక్రవారం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులకు సంబంధించిన కర పత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పోతరబోయిన సత్యనారాయణ, కమిటీ సభ్యులు ఎండీ.ఖలీల్, మల్లెబోయిన బాలయ్య, బత్తిని భిక్షం పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహాల ప్రతిష్ఠాపన



పూజలు చేస్తున్న భక్తులు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు శుక్రవారం కొనసాగాయి. ధ్వజ స్తంభం, నవగ్రహాలు, వీరభద్రులు, కాల బైరవుడు, పార్వతి దేవి, జంట నాగుల విగ్రహాలకు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్, బయ్యని రాజు, మెట్టు మంగేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

భువనగిరి : అనారోగ్యంతో బాధపడుతున్న మండలంలోని అనాజీపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు బొల్లేపల్లి అశోక్‌ను శుక్రవారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు అశోక్, వెంకటేశ్వర్లు, పలువురు నాయకులు పాల్గొన్నారు.